

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

గురువారం 24, జూలై 2025 పేజీలు - 8

# మహాలక్ష్మి ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం మహిళలకు ఎంతో ఉపయోగం



## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ జిల్లా బ్యూరో**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వల్ల ఎంతో మంది మహిళలు వారు అనుకున్నది సాధించగలుగుతున్నారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం లో భాగంగా 200 కోట్ల ఉచిత ప్రయాణం మైలురాయి దాటిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సంబరాలలో భాగంగా మిగతా 3లో





జనగామ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నల్గొండ జిల్లా నుండి

# లక్ష క్యూబిక్ మీటర్ల ఇసుక తీర్మాణం

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

జనగామ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నల్గొండ జిల్లా నుండి లక్ష క్యూబిక్ మీటర్ల ఇసుకను ఇచ్చేందుకు జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం తీన్మాణించిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. మంగళవారం రాష్ట్ర గృహ నిర్మాణ, రెవిన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఇందిరమ్మ ఇండ్లపై నిర్వహించిన సమీక్ష సందర్భంగా ఇసుకలేని జిల్లాలకు ఇసుక రీచ్‌లు ఉన్న జిల్లాల నుండి ఇసుకను సరఫరా చేయాలని జారీ చేసిన ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకుని జనగామ జిల్లాకు లక్ష క్యూబిక్ మీటర్ల ఇసుకను ఇచ్చేందుకు కమిటీ తీర్మానించింది. అలాగే శాలిగౌరారం మండలం వంగమర్తి, చిత్తలూరు ఇసుక రీచ్‌లలో మిగతా 3లో

# ఉత్తమ్‌సైన్యం తెలంగాణ సోషల్ మీడియా లోగో ఆవిష్కరించిన మంత్రి

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌: ఉత్తమ్ సైన్యం తెలంగాణ సోషల్ మీడియా లోగోను పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేత ఆవిష్కరించ డం జరిగింది. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ సూర్యాపేట జిల్లాలో చేపడుతున్న వేల కోట్ల అభివృద్ధి పనులను ప్రతి పౌరునికి అందించాలనే లక్ష్యంతో సోషల్ మీడియా ద్వారా ప్రచార కార్యక్రమాలను ఉత్తమ్ సైన్యం తెలంగాణలో బలంగా నడిపిస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో జరుగుత్ను అభివృద్ధి సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు ప్రజలకు మధ్యకు చేరేలా ఈ వేదిక పనిచేస్తుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎం.డి అజీజ్‌పాషా,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సమ్మెట సుబ్బరాజు, ఉత్తమ్ సైన్యం తెలంగాణ వ్యవస్థాపకులు ఈడ్పుగంటి మోహన్, పద్మశాలీ సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవింద రావు,ప్రధాన కార్యదర్శి గంజి శివ, కోశాధికారి నామని చంద్రశేఖర్ , కాంగ్రెస్ కార్యకర్త నజీర్ అహ్మద్ పాల్గొన్నారు.




# సాధారణ ప్రసవాలు పెంచాలి

## ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్, అంగన్‌వాడీ కేంద్రాల్లో మెను అమలు పర్చాలి

## ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీషు భాషలపై పట్టు సాధించాలి : జిల్లా కలెక్టర్





సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ హాస్పటల్స్‌లో సాధారణ ప్రసవాలు పెంచేలా వైద్యాధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. బుధవారం సూర్యాపేట పట్టణంలోని అంబేద్కర్ నగర్ అర్బన్ పిహెచ్‌సి, ట్రైబల్ వెల్ఫేర్ బాలుర వసతి గృహం, అంగన్‌వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏఎన్‌సి రిజిస్టర్, ఎనిమియా కేసుల వివరాలు అడిగి తెలుసుకు న్నారు. ప్రసూతిల వివరాలు వారికి అందుతున్న సేవల గురించి ఆరా తీశారు. ఫార్మసీ స్టోర్ నంద్ ఉన్న డ్రగ్స్ వివరాలును తెలుసుకున్నారు. 1700 మంది హైపర్ టెన్షన్ కేసులు తమ పరిధిలో ఉన్నారని సిబ్బంది కలెక్టర్‌కి వివరించారు. తదుపరి కలెక్టర్ ట్రైబల్ బాలుర వసతి గృహంలో ఉన్న బియ్యం, వాటర్ టాప్‌లు పరిశీలించారు. విద్యార్థులను ఏమైనా సమ స్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులు లైబ్రరీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రంలోకి వెళ్ళి హాజరు వివ రాలు చూసి, పిల్లలు రోజు అంగన్‌వాడీకి వచ్చేలా చూడాలని సూచించారు. గుడ్లు, బియ్యం, వంట సామాగ్రిని పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో తప్పనిసరిగా మెనూ అమలు పర్చాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వ పబ్లిక్ స్కూల్‌ను సందర్శించి 1, 2వ తరగతి గదిలోకి వెళ్ళి విద్యార్థులచే ముచ్చటించారు. అలాగే 5వ తరగతి గదిలో జరుగుతున్న ఇంగ్లీషు సబ్జెక్టుపై విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి చదివించారు. విద్యార్థులు మంచిగా చదవటంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేసి ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థులు తెలుగు, ఇంగ్లీషు భాషలపై పట్టు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణరాణి, న్వయ, వార్డెన్ కోటేష్, అంగన్‌వాడీ టీచర్ పద్మ, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల పై ఆకాంక్ష విద్యార్థులకు అవగాహన



హాలియా, మేజర్‌న్యూస్ : విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కలిగి ఉండాలని విద్యార్థి దశనుంచే నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని, ఆకాంక్ష ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ మోదాల రవీందర్ అన్నారు. మంగళవారం పాఠశాలలో స్టూడెంట్ అకాడమిక్ యాక్టివిటీలో భాగంగా స్కూల్ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కెప్టెన్, వైస్ కెప్టెన్, క్రీడలు, సాంస్కృతిక, పర్యావరణ విభాగాలకు విద్యార్థులు పోటీలో నిలబడ్డారు. పోలింగ్ ఆఫీసర్ బూత్ ఏజెంట్లు మైక్రో అబ్జర్వర్లు ఏర్పాటు చేసి వారి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు.ఎన్నికల్లో విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. విద్యార్థి దశ నుంచే ఎన్నికలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో ప్రజా పద్ధతిలో ఎన్నికల నిర్వహించి బుధవారం లెక్కింపు చేపట్టారు. ఎన్నికల్లో కెప్టెన్‌గా మణికంఠ వైస్ కెప్టెన్ శివకుమార్ క్రీడలు రాఘువ సాంస్కృతిక ఇస్మాయిల్ సాహిత్య విభాగంలో తనుశ్రీలు గెలుపొందగా ఇట్టి విద్యార్థులను కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

# బుయ్యు వెంకటయ్య మృతి బాధాకరం

## మాజీ ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం పాల్వాయి గ్రామానికి చెందిన బుయ్యు వెంకటయ్య మృతి చాలా బాధాకరమని గుర్రంపోడ్ మాజీ ఎంపీపీ మంచి కంటి వెంకటేశ్వర్లు అన్నారు. పార్థివ దేహానికి పూలమాలవేసి, అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే ప్రభుత్వం నుంచి వారి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని, అలాగే ఏ అవసరం వచ్చినా నేను అండగా ఉంటానని భరోసా ఇచ్చాడు. వారి వెంట ఆంజనేయులు, సాయిబాబా, జోగు వెంకన్న, కొండ్రపల్లి గిరిబాబు, మేకల శ్రీరాములు, సైదులు, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సాగు కోసం నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే



మిర్యాలగూడ టౌన్, మేజర్ న్యూస్ : మిర్యాలగూడ నియోజకవర్గంలో సాగర్ ఎడమ కాలువ ద్వారా విడుదలైన నీటిని వజీరాబాద్ మేజర్ ముల్కల్ కాలువ మేజర్ల ద్వారా మిర్యాలగూడ నియోజకవర్గ రైతులకు సాగు కోసం నీటిని విడుదల చేసిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, గేట్లు ఎత్తి నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# నిరుపేద కంచంలో మెతుకైన కాంగ్రెస్ ప్రభుత్వం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలను దృష్టిలో ఉంచుకొని దారిద్రరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం మండల కేంద్రంలోని గుమ్మకొండ కొండల్ రెడ్డి గార్డెన్‌లో తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు. మండల వ్యాప్తంగా 1492 నూతన రేషన్ కార్డులు మంజూరైనట్లు తాసిల్దార్ వెల్లడించారు. అనంతరం నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రావు మాట్లాడుతూ ఎలక్షన్ల ముందు ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకాలను పకడ్బందీగా అమలు చేస్తూ నిరుపేదలకు అండగా నేనున్నానంటూ రాష్ట్రంలో రేవంత్ సర్కారు ప్రజా పాలన సాగిస్తుందని ఆయన తెలిపారు. గత 13 సంవత్సరాలుగా రేషన్ కార్డులను ఏ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం దారిద్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని సాహసోపేతమైన నిర్ణయం తీసుకుందని అన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులను తొలగిస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేదవాడి కంచంలో మెతుకు అయిందని రవీందర్ రావు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు మహాలక్ష్మి పథకం, నిరుపేదలకు సన్నబియ్యం, వంటి పథకాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మునుగోడులో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్ని రంగాలను అభివృద్ధి చేస్తూ విద్యా, వైద్య కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, మండల స్పెషల్ అధికారి వేణుగోపాల్, మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ మాజీ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య, సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్, వీరమల్ల లోకేష్ గౌడ్, మర్రిగూడ గ్రామ శాఖ అధ్యక్షుడు శేఖర్, భీమా నాయక్, మాతంగి నవీన్, అజిలాపురం మాజీ సర్పంచ్ దండేడ్కర్ అనసూయ అంజయ్య, మాజీ సర్పంచ్ జంగయ్య, కమ్మగూడా మాజీ సర్పంచ్ లుదయ, శ్రీనివాస్ రెడ్డి, ఆయా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, భారీగా హాజరయ్యారు.

# ఘనంగా చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



నూతనకల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిల జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కట్ట మల్లారెడ్డి, గుగులోతు కృష్ణ నాయక్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య,నాయకులు కుంట్ల చంద్రారెడ్డి, మడ్డి లింగయ్య గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు ఇమ్మారెడ్డి రాజ బహదూర్ రెడ్డి, జటంగి గణేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, నాయకులు మద్దెల సురేందర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొల్క సైదులు యాదవ్, వీరబోయిన వెంకన్న, గుగులోతు వీరన్న తదితర పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ

చింతపల్లి, మేజర్‌న్యూస్ : దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పెళ్లిరోజు సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ యాదయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేతరి ఏసు తదితరులు ఉన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ న్యాయం

## – కాంగ్రెస్ నాయకులు వెదిరే విజేందర్ రెడ్డి

మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని అని కాంగ్రెస్ నాయకులు వెదిరే విజేందర్ రెడ్డి అన్నారు. బుదవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో కొంపల్లి గ్రామానికి చెందిన జీడిమడ్ల సంధ్య, భీమనపల్లి పావనిలకు నూతనంగా మంజూరు అయిన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని అన్నారు. ప్రజా ప్రభుత్వం పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ మాదరగోని యాదయ్య, కొంపల్లి పంచాయతీ కార్యదర్శి స్వామి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు దాము యాదయ్య, సంకు శంకర్, బోయపర్తి ప్రసాద్, యాదయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నా రాజీనామాతో గట్టుప్పల్ మండలం చండూరు డివిజన్ ఏర్పాటు

## – మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మునుగోడు, మేజర్‌న్యూస్ : నా రాజీనామాతో గట్టుప్పల్ మండలం, చండూరు డివిజన్ ఏర్పాటు అయిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గుర్తుకు చేశారు. బుదవారం మునుగోడు నియోజకవర్గం గట్టుప్పల్ మండల కేంద్రంలోని ఎస్వి ఫంక్షన్ హాల్లో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంలతో కలిసి నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను అందచేసినారు. గట్టుప్పల్ మండల వ్యాప్తంగా 744 నూతన రేషన్ కార్డుదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గట్టుప్పల్ మండలం కావాలని ఎన్నో సంవత్సరాలుగా డిమాండ్ ఉండేదన్నారు. గట్టుప్పల్ మండలం కోసం ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి కుటుంబానికి నాలుగు లక్షల ఆర్థిక సాయం చేశానని గుర్తుకు చేశారు. అన్ని మండలాలు ఏర్పాటు చేసిన గత ప్రభుత్వం గట్టుపల్ మండలం ఏర్పాటు చేయలేదనీ విమర్శించారు. సోనియాగాంధీ రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇస్తుందన్నారు. రాజధాని హైదరాబాద్‌కు దగ్గరగా ఉన్న, ఎన్నో ఏళ్లుగా మునుగోడు నియోజకవర్గం వెనుకబాటుతనానికి గురైందన్నారు. మునుగోడు నియోజకవర్గాన్ని దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటికి సూచనలు చేశారు. కొత్త మండలంగా ఏర్పడ్డ గట్టుప్పల్ లో ప్రభుత్వ కార్యాలయాలకు భవనాలు లేవు, సరైన రోడ్లు లేవనీ కలెక్టర్ సమయం ఇవ్వండి మా మునుగోడు నియోజకవర్గ సమస్యల పైన ఒకరోజు చర్చిస్తాం కోరారు. ఇందిరమ్మ ఇండ్ల నిబంధనలు సడలించి పేదలకు న్యాయం చేస్తాననీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అడిషనల్ కలెక్టర్ జె.శ్రీనివాస్, ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, ఘట్టుప్పల్ తహసిల్దార్ రాములు, ఇంచార్జి మండల అభివృద్ధి అధికారి మాధవరెడ్డి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నామని జగన్నాథం, ఘటుప్పల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రావుల రమేష్, మునుగోడు నియోజకవర్గ నాయకులు కంచుకట్ల సంపత్ కుమార్,రావుల పర్వతాలు తది తరులు పాల్గొన్నారు.

# స్వామివారి హుండీ లెక్కింపులో పాల్గొన్న సిబ్బంది

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం 41రోజుల హుండీ ఆదాయం 2కోట్ల45లక్షల48వేల023 రూపాయల నగదు, 38గ్రాముల మిశ్రమ బంగారం, 2కిలోల 800 గ్రాముల మిశ్రమ వెండి సమకూరింది. 41రోజుల హుండీ ఆదాయాన్ని కొండక్రింద సత్యనారాయణ స్వామి వ్రత మండప భవనంలో ఆలయ అధికారులు లెక్కించారు. ఆలయ ఈవో ఐఏఎస్ వెంకట రావు వెల్లడించారు. వివిధ రకాల కరెన్సీ వచ్చినవి ఈ ప్రక్రియలోఆలయ అధికారులు ఆలయ సిబ్బంది హుండీ లెక్కింపులో పాల్గొన్నారు. ఆలయ ఖజానాకు తగ్గినఆదాయం. హైదరాబాదు సికింద్రాబాద్ జంట నగరాలలో వరుస బోనాలు కావటం భక్తుల రద్దీ తగ్గి ఆలయ ఖజానాకు తక్కువ మొత్తంలో ఆదాయం సమకూరుందని చెప్పవచ్చు. ఆషాడ మాసంబోనాల సందడితో నెల రోజుల పాటు యాదగిరిగుట్ట ఆలయ పరిసరాల్లో సందడి కూడా తగ్గి ఆలయంలోని ఆర్జిత పూజల్లో తక్కువ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సుకు నిప్పంటించిన దుండగులు



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మండల పరిధిలోని తడకమళ్లలో గుర్తుతెలియని దుండగులు అర్ధరాత్రి సుమారు2 గంటల సమయంలో ఆర్టిసి బస్సుకు నిప్పంటించారు. పార్కింగ్‌లో ఉన్న టిఎస్ 05జ్ 0047 నెంబర్ గల మిర్యాలగూడ డిపోకు చెందిన నైట్ హాల్ట్ బస్సుకు నిప్పంటించడంతో పూర్తిగా దగ్ధమైంది. ఘటన స్థలానికి చేరుకొని ఆర్.ఎం.జాన్ రెడ్డి, డి.ఎం.రామ్మోహన్ రెడ్డి పరిశీలించారు. ఆర్టీసీ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని. దుండగుల కోసం విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టినటు రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు.

## విద్యుత్తు వినియోగదారుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలి

### విద్యుత్ డిఈ.శ్రీనివాసచారి

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : విద్యుత్ వినియోగదారుల ఫోరం వేదికను శుక్రవారం తేదీ జూలై 25 - 2025 తారీకున ఉదయం 10 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 1.30 నిమిషాల వరకు విద్యుత్ వినియోగదారుల సమస్యలపై విద్యుత్ శాఖ ప్రత్యేక కోర్టు మిర్యాలగూడ డివిజన్ ఆఫీస్ ఆవరణ నందు సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నామని ఎలక్ట్రికల్ డివిజనల్ డిఈ ఎం శ్రీనివాస చారి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సాగర్, పెద్దవూర, హాలియా, నిడమనూర్, తిరుమలగిరి, అడవిదేవులపల్లి, దామచర్ల, వేములపల్లి, మాడుగుల పల్లి, మిర్యాలగూడ టౌన్ వన్, మిర్యాలగూడ రూరల్, మిర్యాలగూడ టౌన్ టు మండలాలకు సంబంధించిన విద్యుత్ వినియోగదారులకు హైదరాబాద్ నుండి చైర్ పర్సన్, మెంబర్ టెక్నికల్, మెంబర్ ఫైనాన్స్, మెంబర్ కన్స్యూమర్ ఆఫీసర్. నలుగురు సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించబడును. కావున విద్యుత్ వినియోగదారులు తమ సమస్యల పరిష్కారం కొరకు తెల్ల కాగితంపై వ్రాసి వ్యక్తిగతంగా సమర్పించవచ్చును. ఫిర్యాదు చేయుటకు ఎటువంటి నమూనా లేదు ఎటువంటి రుసుము చెల్లించనవసరము లేదు జిరాక్స్ కాపీలు కూడా అవసరం లేదు విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోగలరని మనవి. విద్యుత్ వినియోగదారులు ఫోరంకు ఫిర్యాదు చేయవలసిన సమస్యలు విద్యుత్తు సరఫరాలో తరచు వచ్చు అంతరాయములు, విద్యుత్తు ఎక్కువ తక్కువ వచ్చు సమస్యలు, విద్యుత్ మీటరు సమస్యలు, విద్యుత్ బిల్లులలో సమస్యలు,కొత్త సర్వీసులు ఇచ్చుటకు నిరాకరణ లేక జాప్యం, యజమాన్య పేరు బదిలీ సర్వీస్‌లో మార్పు, విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ, ట్రాన్స్ఫార్మర్ల మార్పిడి, బకాయిల చెల్లింపు, విద్యుత్తు సరఫరాకు సంబంధించిన ఏ ఇతర సమస్యలు విద్యుత్ చట్టము విద్యుత్ రెగ్యులేటరీ కమిషనుదారు ఆదేశములకు లోబడి తగు విచారణ జరిగిన పిమ్మట పరిష్కరించబడును. విద్యుత్ చౌర్యము, విద్యుత్ ప్రమాదములు, పరిహారముల వంటి సమస్యలు ఫోరం పరిధిలోకి రావు, ఫిర్యాదు చేయవలసిన చిరునామా: కన్స్యూమర్ గ్రీవెన్సస్ రిడ్రేసల్ ఫోరం-1 టీజీ ఎస్పీడీసీఎల్,. ఇంటి నెంబర్ 8-3-167/14. టీజీఎస్పీడీసీఎల్. సిటీ స్టోర్స్ ఎదురుగా. జి.టి.ఎస్. కాలనీ ఎర్రగడ్డ, హైదరాబాద్-45. ఫోన్ నెంబర్- 040.23431431,.23431438.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ టౌన్ 2 రవీందర్ రెడ్డి, కమర్షియల్ సబ్ ఇంజనీర్ నవీన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మహాలక్ష్మి ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం మహిళలకు ఎంతో ఉపయోగం

(మొదటిపేజీ తరువాయి)

బుధవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన ఉచిత బస్సు ప్రయాణ సంబరాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తాను ఢిల్లీలో విద్యార్థిగా ఉన్న సమయంలో ఢిల్లీ మెట్రో రైలు ప్రయాణ సౌకర్యం వల్లనే డిగ్రీని పూర్తి చేయగలిగానని తెలియజేశారు. తనలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం ఎంతోమంది మహిళలు చదువులు, ఉద్యోగాలు, వ్యాపారాల నిర్వహణకు ఎంతగానో మేలు చేస్తున్నదని తెలిపారు. ఉచిత బస్సులలో ఎక్కువమంది మహిళా కండక్టర్లు, డ్రైవర్లు ఉంటే ఇంకా బాగుంటుందని రీజనల్ మేనేజర్‌కు సూచించారు. ఉచిత బస్సు ప్రయాణం 200 కోట్ల మైలురాయి దాటేందుకు కృషి చేసిన ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బందికి ఆమె అభినందనలు తెలియజేశారు. నల్గొండ రీజినల్ మేనేజర్ కే.జానిరెడ్డి, డిప్యూటీ రీజినల్ మేనేజర్ సుచరిత, నల్గొండ డిపో మేనేజర్ శ్రీనాథ్ మాట్లాడారు. ఆర్టీసీలో 200 కోట్ల ఉచిత ప్రయాణం మైలు రాయి దాటిన సందర్భాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన మధుశ్రీ, దీక్షిత, కరుణప్రియ, శ్రీలక్ష్మి, ఎస్.కే ఆఫ్రిన్లకు జిల్లా కలెక్టర్ బహుమతులు అందజేశారు. అలాగే రెగ్యులర్‌గా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం చేసిన మాధవి, జ్యోతి, గీత, ఉష, అనసూయలను జిల్లా కలెక్టర్ శాలువా జ్ఞాపికలతో సన్మానించారు.

***ఉచిత బస్సు ప్రయాణం పై మహిళా ప్రయాణీకురాలి అభిప్రాయం***

రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రవేశపెట్టిన మొదట్లో పథకం ఎలా ఉంటుందో అని అనుకున్నాను. ఇది అమలు చేయడం చాలా కష్టమని భావించాను. అయితే ప్రభుత్వం ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేసింది. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించకుండా ఉండలేకపోతున్నాను. మహిళలకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది, ముఖ్యంగా హైదరాబాద్ లాంటి నగరాల్లో ఇంకా ఎక్కువగా ఉపయోగపడుతుంది. ఆర్టీసీ బస్సులో మహిళలకు భద్రత బాగుంటుంది. వైద్య చికిత్సల నిమిత్తం నిమ్స్ లాంటి పెద్ద పెద్ద హాస్పిటల్స్‌కి వెళ్ళేందుకు ఉచిత ప్రయాణం చాలా బాగా ఉపయోగపడుతుంది. అలాగే ఆర్టీసీ సప్తక్షేత్రాల సందర్శనకు ఏర్పాటు చేసిన బస్సు సౌకర్యం ద్వారా నేను ఉచితంగా ప్రయాణం చేసి సద్వినియోగం చేసుకున్నాను. మహిళల కోసం ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

## లక్ష క్యూబిక్ మీటర్ల ఇసుక తీర్మాణం

(మొదటిపేజీ తరువాయి)

కొత్తగా గుర్తించిన ప్రదేశం నుండి 27 హెక్టార్లలో ఇసుక తీసేందుకు రాష్ట్ర టిజీఎండిసికి ప్రతిపాదనలు పంపించేందుకు సమావేశం తీర్మాణించింది. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా గనుల శాఖ సహాయ సంచాలకులు శామ్యూల్ జాకబ్, భూగర్భ జల వనరుల శాఖ ఉప సంచాలకులు, ఆర్డబ్ల్యూఎస్, ఇతర సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## బిజెపి పాలనలో బస్తాలో డబ్బులు, సంచిలో సరుకులు

### సిపిఐ బంటు వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ మిర్యాలగూడ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల సరుకులు ధరలను పరిశీలిస్తున్న సిపిఐ పార్టీ బృందం ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెరుగుతున్న ధరలను అదుపు చేయటంలో ఘోరంగా వైఫల్యం చెందిందని వారన్నారు. ఇవ్వాలా బస్తాలు డబ్బులు సంచిలో సరుకులు అన్న చందంగా కేంద్ర ప్రభుత్వం తీరు ఉన్నదని వారన్నారు ఇవ్వాళా పేద ప్రజలు ఏమి కొనేటట్లు లేదు ఏమి తినేటట్లు లేదే అన్న చందంగా ఎవరిస్తుందని వారన్నారు పప్పు దినుసులు నూనెలు ఉప్పు మొదలుకొని ఏవి కూడా సామాన్య ప్రజలకు అందుబాటులోకి లేకుండా ఉన్నాయని ఆకాశానికి ధరలో అంటుతున్నాయని కేంద్ర ప్రభుత్వం పునర్ ఆలోచన చేసి పెరుగుతున్న ధరలను అదుపు చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అంజన్న, పెల్లి రామలింగం, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయ్యద్, వేములపల్లి దామరచర్ల మండల కార్యదర్శిలు జిల్లా యాదగిరి, పోలేపల్లి ఉదయ్, మహిళా సమాఖ్య నియోజకవర్గ అధ్యక్షురాలు దాసర్ల దుర్గమ్మ, మహిళా సమైక్య వర్కింగ్ ప్రెసిడెంట్ డి.శాంతి, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు గజ్జల లక్ష్మీనరసింహారెడ్డి, వేములపల్లి గ్రామ శాఖ కార్యదర్శి పుట్టల నగేష్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామ ప్రజలకు మండల ఆరోగ్యశాఖ అధికారులు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు,పరిసరాల పరిశుభ్రత పై బుదవారం సిహెచ్ఓ చరణ్‌నాయక్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో వర్షాలు పడడం వలన మన ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వలన దోమలు స్థావరాన్ని ఏర్పాటు చేసుకుని ఉండి అవి కుట్టడం వలన మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యా వంటి వ్యాధులు సంభవిస్తాయని,అవి ఒకరి నుండి మరొకరికి కుట్టడం ద్వారా వ్యాపింపజేస్తాయని, వర్షాకాలంలో నీరు కలుషితం కావడం వలన,కలుషితమైన ఆహార పదార్థాలు ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన విరోచనాలు, బంక విరోచనాలు, కలరా వంటి రోగాలు ప్రభలే అవకాశం ఉన్నందున వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత తప్పక పాటించాలని వేడివేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, కాచి చల్లార్చిన, పరిశుభ్రమైన నీటిని త్రాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గంగరాజు, హెచ్ఏలు సీతారాం రెడ్డి, రజిని, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

### ఎస్సై ప్రవీణ్ కుమార్

నూతనకల్, మేజర్‌న్యూస్ : మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వాస ప్రవీణ్ కుమార్ వాహనదారులను హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ వాహనాలను నడపాలని, మద్యం సేవించి వాహనాలను నడపరాదని,హెల్మెట్ ను ధరించడం, సీటు బెల్టును వేసుకోవడం,ట్రాఫిక్ రూల్స్ ను పాటించడం వంటి అంశాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## వజ్ర డెంటల్ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత క్యాంపు

భువనగిరి రూరల్, మేజర్‌న్యూస్ : రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరిఆధ్వర్యంలో ఈ రోజు మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, అనంతారం, భువనగిరి విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కొరకు మ్యాక్సీవిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి హైదరాబాద్, వజ్ర డెంటల్ క్లినిక్ భువనగిరి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా ఐ, డెంటల్ క్యాంపును డా. సోమవరపు రాంప్రసాద్ గవర్నర్ ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కొరకు రోటరీ క్లబ్ భువనగిరి చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా 300 మంది పైగా విద్యార్థులకు పరీక్షలు, 100 విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలుగుల ఆగేశ్వర్ రావు అధ్యక్షులు, గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ కాకతీయ రీజియన్, ప్రిన్సిపాల్ జెల్ల స్వప్న, తవిటి వెంకటనారాయణ కార్యదర్శి, మాజి అధ్యక్షులు శెట్టి బాలయ్య యాదవ్, బాలేశ్వర్ రావు, బండారు శ్రీనివాసరావు, కరిపి నర్సింగరావు, ఇన్నర్ వీల్ అధ్యక్షురాలు ఇటిక్యాల లావణ్య, కార్యదర్శి వెంకమ్మ కోశాధికారి ఇటిక్యాల దేవేంద్ర చారి, మాజి కార్యదర్శి కూచిపట్ల సత్యనారాయణ రెడ్డి, సభ్యులు పడాల భాస్కరరావు, గట్టు భాస్కర్ రెడ్డి, రమేష్ బాబు, ఉపాధ్యాయ సిబ్బంది, మాక్స్ విజన్, వజ్ర డెంటల్ క్లినిక్ డాక్టర్స్, పారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో రైతు మృతి



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్: విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన సంఘటన బుధవారం మండలంలోని పెంచికల్‌దిన్నె గ్రామంలో చోటు చేసుకుంది. తొలకరి జల్లుల వేళ ఆనందందో నేలమ్మను పంటగా మార్చే సమయాన ఒక రైతు నారుమడికి యూరియా వేసి నీళ్లు పెట్టేందుకు తన వాగు మోటార్‌ను ఆన్‌చేసే ప్రయత్నంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగడంతో విగతజీవిగా పడిపోయాడు. వివరాల్లోకి వెళ్లితే పెంచికల్‌దిన్నె గ్రామానికి చెందిన నగిరే శ్రీను(58) వ్యవసాయాన్నే వృత్తిగా నమ్ముకుని వ్యవసాయం చేసుకుంటున్న ఆ రైతు కుటుంబంలో తీవ్ర విషాదం మిగిల్చింది. రోజు లాగానే పొలం దగ్గరికి వెళ్లిన శ్రీను నారుమడికి యూరియా చల్లి అనంతరం మోటార్‌తో నీరు పెట్టే ప్రయత్నం చేసే క్రమంలో మోటార్‌ఆన్ చేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్‌షాక్ తగలడంతో మోటార్‌పైనే పడి విగతజీవిగా మారాడు.అక్కడే కొద్ది దూరంలో ఉన్న కొంత మంద ఇరైతులు గమనించి పోలీసువారికి సమాచాం అందించగా అక్కడికి చేరుకున్న పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. తమలో ఒకడిగా నిత్యం వ్యవసాయ క్షేత్రంలో కష్టజీవిగా పనులు చేసుకుంటూ ఉండే శ్రీను ఒక్కసారిగా కుప్పకూలీపోవడంతో ఆ దృశ్యం చూసిన గ్రామస్తులు తీవ్ర భయాందోళన తో పాటు ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల కొన్ని మాసాల క్రితం చిన్న కుమారుడు పెళ్లి జరగగా ప్రమాదవశాత్తు కిందపడి కోమాలోకి వెళ్లి వైద్యసేవలు తీసుకుంటున్న తరుణంలోనే ఇలా తండ్రికి మృత్యువు వెంటాడంతో కుటుంబంతో పాటు బంధుమిత్రులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కరించాలని కోరుతూ యూపీఎస్సీ మండల స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ శ్రీనివాసులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళడం కోసం ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తామని, ఆగస్టు 23న హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి మహాధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రజియుద్దీన్, ఎన్.వెంకటయ్య, పి.శ్రీనివాస్, కస్తూరిబా ఉపాధ్యాయినిలు సిహెచ్.విజయలక్ష్మి, జ్యోతి, వసుమతి తదితరులు పాల్గొన్నారు.

***హాలియా :*** ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యారంగ పెండింగ్ సమస్యల పరిష్కారం



కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ మూడు దశల పోరాటంలో భాగంగా యుఎస్‌పిసి అనుముల మండల కమిటీ ఆధ్వర్యంలో అనుముల మండల తహశీల్దార్‌కి మెమోరండం సమర్పించడమైనది. ఈ కార్యక్రమంలో యుఎస్‌పిసి జిల్లా నాయకులు టీఎస్ యుటీఫ్ జిల్లా కార్యదర్శి రాచమల్ల రమాదేవి, అనుముల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చింతపల్లి రవీందర్, ఎస్.కె.సయ్యద్ మియా, ఉపాధ్యక్షులు చెన్ను వెంకట్ రెడ్డి, మద్దెల ప్రసాద్, రమావత్ ప్రశాంత్ కుమార్, కృష్ణవేణి మేడం, కే.మహేష్, ఎస్.కె షాబుద్దీన్, అంజయ్య, రవీందర్ పాల్గొన్నారు.

***చింతపల్లి :*** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్‌పిసి) ఆధ్వర్యంలో జరిగే మూడు దశల పోరాట కార్యక్రమాలలో మొదటి దశ కార్యక్రమంలో భాగంగా చింతపల్లి మండల తహసిల్దార్ రమాకాంత్ శర్మకి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యుయస్‌పిసి నల్లగొండ జిల్లా నాయకులు, టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి, కాశిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే దశలవారీ పోరాటంలో భాగంగా మండల తహసీల్దార్ రమాకాంత్ శర్మ ద్వారా ముఖ్యమంత్రికి వినతి పత్రాలు సమర్పించామని అన్నారు. ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తామని, ఆగస్టు 23న హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి మహాధర్నా నిర్వహిస్తామన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేసి, ఈనెలాఖరులోగా ప్రక్రియను పూర్తి చేయాలని, నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని, ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. యుయస్ పిసి జిల్లా నాయకులు టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కోట్ల యాదగిరి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలని, పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఒ 2,3,9,10లను రద్దు చేసి జిఒ 11,12ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని, వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని, గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని, అన్నారు.ఈ కార్యక్రమంలో యుయస్‌పిసి మండల నాయకులు, టిఎస్ యుటిఎఫ్ చింతపల్లి మండల అధ్యక్షులు సిలివేరు నారాయణ, ప్రధాన కార్యదర్శి ముసుగు ఆనందబాబు, సీనియర్ నాయకులు దొడ్డి సుందరయ్య, ఉపాధ్యక్షులు బుడిగపాక వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# పద్మశాలీ సంఘం భవన నిర్మాణానికి నిధులు కేటాయిస్తా

## – మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః పట్టణంలోని పద్మశాలీ సంఘం భవన నిర్మాణానికి,మౌలిక వసతులు వంటి అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తానని రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాల శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పద్మశాలీ సంఘం నాయకులకు హామీ ఇచ్చారు.బుధవారం స్థానిక పద్మశాలీ సంఘం నూతన కమిటీ సభ్యులు టిపిసిసి జాయింట్ సెక్రటరీ ఎం.డి అజీజ్‌పాషా,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సమ్మెట సుబ్బరాజు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలసి పద్మశాలీ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి రావాలని బొకేను అందచేసి ఆహ్వానించడం జరిగింది. పద్మశాలీ సంఘం భవన అభివృద్ధికి నిధులు తవవంతు సహకారం అందిస్తానని మంత్రి ఉత్తమ్ హామీ ఇవ్వడం పట్ల పద్మశాలీ సంఘం నూతన కమిటీ సభ్యులు మంత్రి ఉత్తమ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం నూతన అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, ప్రధాన కార్యదర్శి గంజి శివ, కోశాధికారి నామని చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకి గణితం బోధించిన కలెక్టర్

## భూభారతి అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి

చివ్వెంల, మేజర్‌న్యూస్ ః పదవ తరగతి విద్యార్థులకి గణితం సబ్జెక్ట్‌ని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ బోధించారు. బుధవారం చివ్వెంల మండలం ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల, తహశీల్దార్ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో కలెక్టర్ చేతుల మీదుగా మునగ మొక్క నాటినారు. 10వ తరగతిలో జరుగుతున్న గణితం క్లాస్‌కి వెళ్ళి విద్యార్థులని పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులచే బోర్డుపై లెక్కలు వేసి చేపించారు. కలెక్టర్ మ్యాథ్స్ క్లాస్ తీసుకున్నారు. కంప్యూటర్ ల్యాబ్ పరిశీలించి విద్యార్థుల కొరకు కుర్చీలు ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. హాస్టల్‌లో డ్రైనేజి, త్రాగునీరు సమస్య ఉందని తెలపగా వెంటనే పరిష్కరించాలని అలాగే ఇంకుడుగుంత నిర్మించాలని ఎంపిడిఓకి సూచించారు.

***తహశీల్దార్ కార్యాలయం తనిఖీ...***

భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా త్వరగా పరిష్కరించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ తెలిపారు. బుధవారం చివ్వెంల మండలం కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. భూభారతిలో భాగంగా రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల వివరాలను దరఖాస్తుల వివరాలను మీకు తెలుసుకున్నారు. దరఖాస్తుల పరిశీలనకు వెళ్ళినప్పుడు సంబంధిత డాక్యుమెంట్లన్ని తీసుకెళ్లాలని రైతుల సమక్షంలో పరిశీలన చేయాలని తెలిపారు. భూభారతి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను తప్పక పరిష్కారం కావాలని సిబ్బందికి ఆదేశించారు. త్వరలో రెవెన్యూ అధికారులు తమ వద్దకు వస్తారని సమస్యను పరిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రకాష్ రావు, ఎంపిడిఓ సంతోష్, ఎంపిఓ దయాకర్, అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఏపిఓ ఇరుగు నాగయ్య, ఆర్ఐలు శ్రీనివాస్, శ్రావణి, హెడ్ మాస్టర్ లింగయ్య, హాస్టల్ వార్డెన్ కవిత, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల డీలర్లు ప్రభుత్వ నిబంధనలకు లోబడి వ్యాపారం చేయాలి

## – ఏడిఏ రవి

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఎరువుల డీలర్లందరూ వ్యాపారం చేయాలని హుజూర్‌నగర్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రవి సూచించారు. బుధవారం మండల వ్యవసాయ అధికారి జావేద్‌తో కలసి ఏడిఏ రవి పట్టణంలో గల ఎరువుల దుకాణాలతో పాటు పిఏసిఎస్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల డీలర్లు అధిక ధరలకు యూరియా విక్రయించినట్లయితే లైసెన్స్‌లు రద్దుచేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని రైతులు ఎవరూ కూడా ఆందోళన చెందవద్దన్నారు. ధాఫలవారీగా యూరియా అందుబాటులో ఉంటుందన్నారు. రైతులు యూరియా ఎప్పుడు అవసరం ఉంటే అప్పుడు తీసుకవెళ్లాలన్నారు.

# ఘనంగా భారతీయ మజ్దూర్ సంఘ్ ఆవిర్భావ దినోత్స వేడుకలు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ః దేశం కోసం పని చేస్తాం,తగిన వేతనం సాధిస్తామని నినాదం భారతీయ మజ్దూర్‌సంఘ్ సొంతమని ఆర్ ఎస్ ఎస్ చౌటుప్పల్ ఖండ ప్రతినిది చినుకని యువరాజు అన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని లింగోజిగూడెం వంశీ రబ్బర్ కంపెనీ బియంఎస్ కమిటి ఆధ్వర్యంలో 70వ ఆవిర్భవ దినోత్సవ వేడుకల సందర్భంగా బియంఎస్ జిల్లా ఆధ్యక్షులు పర్ణె రాజి రెడ్డి బియంఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆర్ ఎస్ఎస్ చౌటుప్పల్ ఖండ ప్రతినిధి చినుకని యువరాజు హజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. దేశం పట్ల అంకిత భావం ఉన్నప్పుడే వారిలో దేశ భక్తి నిర్మాణం అవుతుందని అన్నారు. భారత దేశంలో అన్ని కార్మిక సంఘుల కంటే అత్యధిక సభ్యత్వం కలిగిన సంఘం బియంఎస్ అని కొనియాడారు. బియంఎస్ మొదట దేశ సంక్షేమం, ద్వితీయ పరిశ్రమ సంక్షేమం, కార్మిక సంక్షేమం అని తెలిపారు. అనంతరం రాజిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పేట్టిన నాలుగు కార్మిక చట్టాలలో మొదటి రెండు వాటిని స్వాగతించిందని తెలిపారు. మిగిత రెండు చట్టాలను సవరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బియంఎస్ ప్రదాన కార్యదర్శి బొలమోని రాజు, కార్య అధ్యక్షులు కే ఐలయ్య, కోశాదికారి పి రాజిరెడ్డి, కె వెంకటేష్, ఎన్ సత్యేందర్, బి లింగారెడ్డి సభ్యులు పాల్గోన్నారు.

# నేరాల నివారణకు క్షేత్రస్థాయిలో నిఘా ఉంచాలి

## ప్రజలకు అందుబాటులో ఉండాలి

## బాగా పని చేసేవారికి గుర్తింపు ఉంటుంది : జిల్లా ఎస్పీ నరసింహ

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః నేరాల నివారణకు క్షేత్రస్థాయిలో నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ నరసింహ అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ పోలీసు అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు అధికారులు నేరాల నివారణలో సమిష్టిగా పనిచేయాలని ఆదేశించారు. సమీక్షలో భాగంగా నేరాల నమోదు, పెండింగ్ కేసులు, కోర్టు మానిటరింగ్, శిక్షల అమలు, డయల్ 100 కాల్స్, సిటిజన్ ఫీడ్ బ్యాక్ క్యూఆర్‌కోడ్ పనితీరు, ఫిర్యాదులపై స్పందన, వాహనాల తనిఖీ, అనుమానిత వ్యక్తుల కదలికలు, రౌడీషీటర్స్ పై నిఘా, రోడ్డు ప్రమాదాల నిర్మూలన, సైబర్ మోసాల్లో నగదు రిఫండ్, దొంగతనాల కేసుల్లో కేసుల డిటెక్షన్ మొదలగు అంశాలను సమీక్షించారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ విజువల్ పోలీసింగ్ నిర్వహించాలని, పెట్రోలింగ్, బీట్స్ సమర్ధవంతంగా నిర్వహించి ప్రజలకు బరోసా కల్పించాలని ఆదేశించారు. అనంతరం సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్‌కు మెరిటోరియస్ సర్వీసు రివార్డు అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డిఎస్పీ ప్రసన్నకుమార్, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ హరిబాబు, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, రంజిత్ రెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు చరమంద రాజు, రజిత, శివశంకర్, నాగేశ్వరరావు, రామకృష్ణారెడ్డి, నరసింహారావు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# కామ్రేడ్ సెహగల్ స్ఫూర్తితో ప్రజాసేవకు అంకితం కావాలి

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః క్రామేడ్ లక్ష్మీ సెహగల్ స్ఫూర్తితో ప్రజాసేవకు మహిళలు అంకితం కావాలనిఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకటచంద్ర, జిల్లాకార్యవర్గ సభ్యురాలు ఇందిరాల త్రివేణి కోరారు.బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలోని అమరవీరుల భవనంలో సెహగల్ 12వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ఐద్వా సంఘ నాయకురాళ్లతో కలసి సెహగల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ లక్ష్మీ సెహగల్ అడుగుజాడల్లో, ఆమె ఆశయాలకు అనుగుణంగా ఐద్వా సంఘ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పల్లె వెంకటరెడ్డి, వెన్నెల బాలకృష్ణ, పోసనబోయిన హుస్సేన్ , శీలం శ్రీను, వట్టెపు సైదులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం




చండూర్, మేజర్‌న్యూస్ : విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చారు. చండూరు మండల కేంద్రములో ఏఐఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక విద్యాసంస్థలన్ని బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ చండూరు మండల కార్యదర్శి కురుపాటి పరమేష్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఎంఈఓ, డిఈఓ పోస్టులను భర్తీ చేయాలి, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీ ఎంబర్స్మెంట్ స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయాలి అని తదితర డిమాండ్ లతో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్, హరి కృష్ణ, చరణ్, రమేష్, జోగేదర్, నవీన్, మహేష్, జగన్ పాల్గొన్నారు.

**హాలియా :** విద్యా సంస్థల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష, విద్యార్థి సంఘాల పిలుపు మేరకు బుధవారం ఆయా సంఘాల ఆధ్వర్యంలో హాలియా మండల కేంద్రంలో పాఠశాలల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపధ్యక్షుడు రమావత్ శోభన్ బాబు, ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ నియోజకవర్గ కార్యదర్శి కోరే రమేష్ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా పాఠ్యపుస్తకాలు ఇవ్వలేదని, ఉపాధ్యాయ, లెక్చరర్ల ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని,విద్యార్థులకు ఉచిత బస్‌పాస్ చార్జీలను తగ్గించి ఫ్రీగా ఇవ్వాలని, పాఠశాలల మూసివేతను విరమించుకోవాలని, మధ్యాహ్న భోజనం మెనూ చార్జీలను పెంచి నాణ్యతతో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని, ఖాళీగా ఉన్న ఎంఈవో, డీఈవో పోస్టులు భర్తీ చేయాలని, జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజన పథకం అమలు చేయాలని, జాతీయ విద్యావిధానం 2020 రద్దు చేయాలని, గ్రామాలకు బస్సులను నడపాలని డిమాండ్ కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కుర్ర రమేష్, శ్రీధర్, విజయ్, గణేష్, మౌనిక, సునీల్, కాశీ, రవి, ప్రవీణ్, శశికిరణ్, భరత్, సుజాత్, అనూష, కృష్ణ పాల్గొన్నారు.




**దామరచర్ల :** ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో దామరచర్ల మండలంలో ఉన్న విద్యాసంస్థలను బంద్ నిర్వహించడం జరిగింది. అనంతరం విద్యార్థి సంఘం నాయకుడు వీరన్న నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి 18 నెలలు గడుస్తున్న విద్య రంగానికి మంత్రిని కేటాయించక పోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యారంగాన్ని నాశనం చేస్తుందని విమర్శలు చేస్తూ ఇది దద్దమ్మ ప్రభుత్వమని చెప్పిన ప్రస్తుత ముఖ్యమంత్రి అధికారంలో వచ్చిన తర్వాత విద్యారంగాన్ని తుంగలో తొక్కినట్టు సమస్యల సుడిగుండంలో నెట్టివేస్తున్న ఈ ప్రభుత్వాన్ని దద్దమ్మ ప్రభుత్వం అనాలా అని అన్నారు. ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో 8600 కోట్ల పెండింగ్ స్కాలర్‌షిప్‌లు సుమారు 70 కోట్ల గిరిజన హాస్టల్‌ల బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని అన్నారు. రాష్ట్రంలో అద్దె భవనాలలో నడుపుతున్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో గురుకులాలు సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యాధికారులు పర్యవేక్షణ లోపం వలన గ్రామీణ ప్రాంతాలలో విద్యావ్యవస్థ చిన్న భిన్నం అవుతుందన్నారు. కావున తక్షణమే ఖాళీగా ఉన్న ఎంఈఓ డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని




కోరారు. ప్రభుత్వ జూనియర్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన అమలు చేస్తామని వాగ్దానాలు ఇస్తున్నారు. తప్ప ఆచరణలో పెట్టకపోవడం సిగ్గుచేటు అన్నారు ప్రభుత్వ పెద్దలకు కమిషన్ల మీద ఉన్న సోయి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం పై లేదన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి బలోపేతం చేయకుంటే బకాయిలో ఉన్న స్కాలర్‌షిప్ మెస్ చార్జీలను విడుదల చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలను మంత్రులను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్డిఎస్ జిల్లా కార్యదర్శి కిరణ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు విష్ణు ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల నాయకులు పవన్ నాగ శివ బంటు జగన్ ఆంజనేయులు భాను తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్య రంగ సమస్యలను పరిష్కరించాలంటూ తలపెట్టిన ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మాల్ టౌన్‌లో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ప్రైవేట్ విద్యాసంస్థల బంద్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాల్ టౌన్ బాధ్యులు కంబాలపల్లి విప్లవ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న విద్య రంగ సమస్యలను గాలికి వదిలేసింది అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు లేక అనేక మైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజుల దోపిడిని అరికట్టాలని, ఫీజుల నియంత్రణ కోసం సమగ్ర చట్టం చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో 8600 కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయి. స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులందరికీ ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరారు. ఇప్పటికైనా ఈ యొక్క డిమాండ్స్‌ను ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా చింతపల్లి మండల వ్యాప్తంగా వామపక్ష విద్యార్థుల బందు విజయవంతమైనట్లు ఏఐఎస్ఎఫ్ డివిజన్ నాయకులు శంషుద్దీన్ తెలిపారు.




**భువనగిరి టౌన్ :** పెండింగ్‌లో ఉన్న 8300 వేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్ అన్నారు. బుధవారం భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ ఏఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ పిలుపుమేరకు జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి విద్యాసంస్థలను బంద్ నిర్వహించి, ప్రిన్స్ చౌరస్తా వద్ద విద్యార్థులతోటి నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుంచి 8300వేల కోట్ల స్కాలర్షిప్లో పెండింగ్లో ఉన్నాయి విడుదల చేయడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు, నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న స్కాలర్షిప్లు విడుదల చేయడంలో చిత్తశుద్ధి కనబడటం లేదు, ఒకవైపు ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల బలవపదం చేస్తామంటున్న ప్రభుత్వం మరోవైపు ఎలాంటి అనుమతులు లేని ప్రైవేట్ విద్యాసంస్థలను స్థానిక ఎమ్మెల్యేలు ప్రారంభించడం సిగ్గుచేటు అదేవిధంగా జిల్లాలో ప్రవేటు విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజుల దోపిడీ చేస్తున్న అధికారులు చూసి చూడంగానే వివరిస్తున్నారు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవేటు విద్యాసంస్థలు తొత్తుగా వ్యవహరిస్తున్న పారిపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ప్ర ప్రభుత్వ పాఠశాలలో కనీసం మౌలిక సదుపాయాలు లేవు,విద్యార్థులకు ఇప్పటివరకు రెండు దుస్తుల, పూర్తిస్థాయిలో పుస్తకాలు ఇవ్వలేదు అదేవిధంగా జిల్లాలో ఉన్నటువంటి సంక్షేమ హాస్టల్లో పూర్తిగా శిథిల వ్యవస్థలో ఉన్నాయి తెలంగాణ విద్యా సంస్థలు అంటేనే గురుకులం చెప్పుకున్న రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల్లో రోజుకు ఫుడ్ పాయిజన్ గురవుతున్న కనీసం అధికారులు పరామర్శించడం లేదు అని, గురుకులాలకు సొంత భవనాలు లేక అద్దె కొనసాగుతున్నాయినీ, అద్దె భవనాలు కూడా కిరాయికి కట్టలేక యజమానులు తాళాలు వేసే పరిస్థితి ఉన్నదనీ, సంక్షేమ హాస్టళ్లకు, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలనీ, జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలకు బస్ సౌకర్యం కల్పించాలి, జిల్లాలో ప్రభుత్వ విద్యా రంగం బలోపేతంపై జిల్లా కలెక్టర్ విద్యార్థి సంఘాల నాయకులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని, జిల్లాలో విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని, ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని జిల్లా విద్యాశాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల రాహుల్ జిల్లా కమిటీ సభ్యులు ఈర్ల కార్తీక్, భవాని శంకర్, సతీష్, అభినవ్, అరవింద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు చిప్పలపల్లి బన్నీ, వంశీ తదితరులు పాల్గొన్నారు.




**నూతనకల్ :** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు,జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని, రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ బుధవారం వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపులో భాగంగా మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో బంద్ ను విజయవంతం చేయడం జరిగిందని పిడిఎస్‌యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయివేటు, కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకువస్తామని చెప్పి తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందనీ అన్నారు. ఇప్పటికీ రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి దిక్కులేదని తక్షణమే నియమించాలన్నారు. ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈవో, డీఈవో పోస్టులను భర్తీ చెయ్యాలనీ డిమాండ్ చేశారు. ఇంటర్ కళాశాలలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలనీ, పెండింగ్ స్కాలర్ షిప్‌లను విడుదల చేయాలనీ అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక సదుపాయాలు కల్పించి,నిధులు కేటాయించాలనీ కోరారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలనీ, సంక్షేమ హాస్టల్‌తో పాటు గురుకులాలకు సొంతభవనాలు నిర్మాణం చేయాలని, ప్రతి మండలంలో గురుకులాలు, మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు ఇవ్వాలనీ, నూతన జాతీయ విద్యా విధానాన్నీ తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ బంద్‌కు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు మనీ, శివ, బన్నీ, రాజు, మల్లేష్, సురేష్, రమేష్, రాజేష్, లింగన్న, రాము, వెంకన్న, సతీష్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




**కోదాడ :** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ బుధవారం వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన పాఠశాలు, జూనియర్ కళాశాలల బంద్ విజయవంతం అయింది. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇప్పటికీ విద్యారంగం పై సవతి తల్లి ప్రేమను కనబరుస్తూ విద్యార్థులను మోసం చేస్తున్నదని ఏఐవైఎఫ్, పివైఎల్ ఏఐఎస్ఎఫ్, పి డి ఎస్‌యు నాయకులు ఆరోపించారు. విద్యా సంస్థల బంద్ సందర్భంగా పాఠ శాలలు, జూనియర్ కళాశాలలోని విద్యార్థుల తరగతులను బహిష్కరించి, నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థి, యువజన సంఘాల నాయకులు సంయుక్తంగా మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని అనేక సంవత్సరాలుగా విద్యార్థి, యువజన సంఘాలు పోరాటాలు చేస్తున్నా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేకపోకడం వల్లనే విద్యారంగం కుంటుపడిందని వారు ఆరోపించారు. ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్, ఎంఇఓ, డీఈఓ, తదితర పోస్టులను భర్తీ చేయాలని, ఇంటర్మీడియట్ కళాశాలల్లో అవినీతిని, గుర్తింపు లేని విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 8వేల కోట్ల రూపాయల విద్యార్థుల ఉపకార వేతన బకాయిలను, బోధనా రుసుములను విడుదల చేయాలని, రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించి, నిధులు కేటాయించాలని, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థుల మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచి వాటిని నిర్దిష్టంగా అమలు చేయాలని,బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చేయాలని, విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత బస్ పాస్ సౌకర్యాన్ని కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్ట ఉద్యోగ క్యాలెండర్ ను విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, యూత్ డిక్లరేషన్ ను ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ రవి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తమ్మనబోయిన నరేష్, పిడిఎస్యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పులి రాఖిలి, పిడిఎస్యు, ఏఐఎస్ఎఫ్ డివిజన్ నాయకులు విష్ణు, వికాస్, మాదాసు చరణ్, సిహెచ్ అజయ్, బి చందు కుమార్, ఉమేష్, వికాస్, సంధ్య, స్వరూప, అఖిల తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# భూమి, కూలీ పోరాటాలను ఉదృతం చేస్తాం

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగయ్య

బీబీనగర్,మేజర్,న్యూస్‌: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మిగులు భూములను భూమిలేని పేదలకు పంచాలని,కనీస వేతనాలు చట్టం అమలు చేసి రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భూమి,కూలీ పోరాటాలను ఉదృతంగా నిర్వహిస్తామని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగయ్య అన్నారు.బుధవారం మండలకేంద్రంలోని పీఆర్‌జీ ఫంక్షన్ హాలో జరుగుతున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేల సందర్భంగా ఆయన పాల్గొని కెరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ మృతికి కమిటీ సంతాపాన్ని తెలియజేసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ తెలంగాణలో వివిధ రకాల సంబంధించిన ప్రభుత్వ భూములు లక్షలాది ఎకరాలు ఉన్నాయని వాటిని భూమిలేని పేదలకు పంచడానికి నేటి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమి ఇబ్బంది అవుతుందో తెలియజేయాలని అన్నారు.గత పాలకులు 10 సంవత్సరాలు మాటలతో కాలం ఎలమెల్లదీశారని విమర్శించారు.నేటి ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు వాటిని అమలు చేయలేదని ప్రశ్నించారు.రాష్ట్రంలో లక్షమందికి పైగా గుడిసలు వేసుకొని జీవిస్తున్నారని వారందరికి 120 గజాల స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ కూలీలు నివసిస్తున్న ప్రాంతాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని వ్యవసాయ కూలీలు నివసిస్తున్న ప్రాంతాల్లో ప్రత్యేక నిధులు కేటాయించి రోడ్లు,విద్యుత్తు,డ్రైనేజీ మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ఇస్తానన్న 12వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.విద్య,వైద్యం అందుబాటులో లేక పేదలు తమ కూలీ డబ్బులన్నింటిని వాటికే ఖర్చు చేస్తున్నారని ప్రభుత్వ రంగంలో కూడా విద్య, వైద్యము అందించాలని అన్నారు.రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై పోరాటాలు కొనసాగిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోతెలంగాణ వ్యవసాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు,జాతీయ కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్,బొప్పని పద్మ,నారీ ఐలయ్య,వెంకటేవ్వర్లు,జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి,ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ,మాటూరి బాలరాజు,సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్,తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్,రామచంద్రారెడ్డి, ముత్యాలు, రాజు, అంజయ్య,బిక్షపతి,బాటు,తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి అర్జీల పై క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు

కోదాడ, మేజర్‌న్యూస్ : భూ భారతి ఆర్జిలపై క్షేత్ర స్థాయి పరిశీలన చేసి భూ సమస్యలను పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. బుధవారం కోదాడ తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీఓ సూర్యనారాయణతో కలిసి అదనపు కలెక్టర్ పి.రాంబాబు భూ భారతి పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా భూ భారతి చట్టం అమలులో భాగంగా నిర్వహించిన రెవిన్యూ సదస్సులో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని అధికారులకి సూచించారు. రెవిన్యూ సదస్సులో 904 ధరఖాస్తులు వచ్చాయని, అందులో 196 సాధాబైనమా ధరఖాస్తులు ఉన్నాయని, 588 మందికి నోటీసులు ఇవ్వటం జరిగిందని, అలాగే 16 మంది రైతుల భూ సమస్యలు పరిష్కరించటం జరిగిందని ఈ సందర్బంగా తహసీల్దార్ అదనపు కలెక్టర్‌కి వివరించారు. వర్షాకాలంలో కోదాడ మున్సిపాల్టీలో వరద ప్రభావిత ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఖమ్మం రోడ్డు లో ఉన్న షిర్డీ సాయి నగర్ బ్రిడ్జిని అధికారులతో కలిసి పరిశీలించి మున్సిపల్ కమిషనర్‌కి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వాజీద్ అలీ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఆర్ఐ రాజేష్, భవాని, శ్రీకాంత్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వరదనీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

## – మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌: రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో ఎన్నెస్పీ కెనాల్ ఆధునీకరణ పనులతో వరదనీటి సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చేస్తున్నట్లు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలిటి పరిధిలోని మూడవ వార్డు ఎన్జీవోస్ కాలనీకి అనుకుని ఉన్న ఎన్నెస్పీ కెనాల్ లింగగిరి మేజర్ నుండి వరద నీరు రాకుండా మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు చేపట్టిన తాత్కాలిక పనులను ఆయన పరిశీలించారు.

# గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు రాలేదు

## – మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

మునుగోడు, మేజర్‌న్యూస్ : గత ప్రభుత్వం పదేళ్లలో పేదవారికి ఒక్క రేషన్ కార్డు రాలేదనీ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. బుధవారం మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని అధికారిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని అన్ని గ్రామాలలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం, పేదల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఉప ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే గత బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించారనీ ఎద్దేవా చేశారు. నాడు వైఎస్ హయాంలో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఇచ్చిందన్నారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఇస్తున్నాం అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన దొడ్డు బియ్యం దళారుల చేతిలోకి వెళ్తే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యం ప్రతి పేదవాడి కంచంలో మెతుకైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం, పేదల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తుంటే బిఆర్ఎస్ ఓర్వలేక పోతుందనీ మండిపడ్డారు. అనంతరం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రేషన్ కార్డు అనేది పేదవాళ్లకు చాలా ముఖ్యమైనది అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా పంపిణీ జరగలేదని విమర్శించారు. గత ప్రభుత్వం సంక్షేమ పథకాలన్నీ కూడా ఉప ఎన్నికలతో ముడిపెట్టేదనీ ఆరోపించారు. సంక్షేమ పథకాలు నిష్పక్షపాతంగా లబ్ధిదారులకు అందేలా చూడాలనే అభిప్రాయంతో శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి ఉన్నారన్నారు. కులాల కతీతంగా, పార్టీలకతీతంగా లబ్ధిదారులకు అందేలా చూడాలని అధికారులకు సూచించారు. నిరుపేదల విషయంలో ఇందిరమ్మ ఇల్లుల నిబంధనలు సడలించాలని కోరారు. ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చేస్తున్న ప్రయత్నం సంతోషమైన విషయం హర్షం వ్యక్తం చేశారు. మునుగోడు మండల వ్యాప్తంగా నూతనంగా మంజూరు అయిన 1828 రేషన్ కార్డుదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ, అడిషనల్ కలెక్టర్ జె.శ్రీనివాస్, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, చండూరు ఆర్డీవో వి.శ్రీదేవి, ఇంచార్జీ తహసీల్దార్ నేలపట్ల నరేష్, ఇంచార్జి మండల అభివృద్ధి అధికారి మేకల విజయభాస్కర్, యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి,జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, కాంగ్రెస్ పార్టీ మునుగోడు పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు, యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి,తాజా మాజీ సర్పంచ్‌లు మిర్యాల వెంకన్న, జాల వెంకటేశ్వర్లు, నడింపల్లి యాదగిరి, మండల నాయకులు వెదిరే విజయేందర్ రెడ్డి, మందుల బీరప్ప, శంకు శంకర్, బోయపర్తి ప్రసాద్, జాల మణి పాల్గొన్నారు.

# రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయాలి

## – ఊట్కూరి అశోక్ గౌడ్

భువనగిరి కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా కిసాన్ మోర్చా భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు పరచాలని, అన్ని వడ్లకు 500 బోనస్ కల్పించాలని, గంధ మల్లా రిజర్వాయర్, బునాది గాని కాలువ రైతులకు నీరు అందించే కాలువలు వెంటనే పూర్తి చేయాలని, యంత్ర పరికరాల మీద సబ్సిడీ కొనసాగించాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్‌కు మెమొరండం ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

# పిచ్చయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

అడవిదేవులపలి,మేజర్‌న్యూస్‌: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గోపగాని హనుమంతు తండ్రి అయిన గోపగాని పిచ్చయ్య దశదిన కార్యక్రమంలో బుధవారం ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ పాల్గొని పిచ్చయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమావత్ బాలునాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా శ్రీనివాస్, బుజ్జి బాబు,ఎస్సీ సెల్ నాయకులు కొమ్ము దాసు, కుర్ర మోతీలాల్, ఆనోక్, గంగరాజు,వెంకన్న, కలకొండ హరీష్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించేందుకు

# అటల్ టింకరింగ్ ల్యాబ్ దోహదం

## కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్

కోదాడ, మేజర్‌న్యూస్ : విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించి గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగడానికి అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు ఎంతో దుగదపడతాయని కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్ తెలిపారు. బుధవారం పట్టణంలోని పీఎం బాలుర ఉన్నత పాఠశాల నందు కోదాడ, హుజూర్నగర్ రెండు డివిజన్ల పరిధిలోని పీఎం శ్రీ పాఠశాలల సైన్సు, గణిత ఉపాధ్యాయులు 36 మందికి రెండు రోజులపాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమ ముగింపు సందర్భంగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు చక్కటి గుణాత్మక విద్యను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయలతో ల్యాబ్‌ను ఏర్పాటు చేసింది అన్నారు. నూతన ఆవిష్కరణలు, పరిశోధనలకు ల్యాబ్‌లు దోహదం చేస్తాయన్నారు.జిల్లా సైన్స్ అధికారి లామ్ దేవరాజు మాట్లాడుతూ విద్యార్థులలో సైన్సు ఆసక్తిని పెంచి భావి భారత శాస్త్రవేత్తలుగా, ఆవిష్కర్తలుగా ఎదిగేందుకు కేంద్ర ప్రభుత్వం అటల్ టింకరింగ్ ల్యాబ్ లను ఏర్పాటు చేసిందన్నారు. రిసోర్స్ పర్సన్స్ కిషన్,ప్రశాంత్, రఘు లు రెండు రోజులపాటు ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోదాడ, హుజూర్నగర్ సైన్స్,గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవం

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణ సమీపంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వర్ణగిరిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణమహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు.

# భువనగిరి పార్లమెంట్ అభివృద్ధి ప్రదాత చామల

## – రాష్ట్ర నాయకులు, అతహార్

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్బంగా భువనగిరి మున్సిపల్ రాయగిరి లోని సహృదయ వృద్ధ అనాధ ఆశ్రమంలో కాంగ్రెస్ నాయకులు అతహర్ ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్బంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇదే విధంగా పార్లమెంట్‌లో కొట్లాడి నిధులు తీసుకువచ్చి భువనగిరి పార్లమెంట్ ను అభివృద్ధిలో ముందుంచాలని కోరారు. ఎంఎంటీఎస్ కొరకు తెచ్చిన నిధులు పుట్టినరోజు కానుకగా భావిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సమితి చైర్మన్ అవేస్ చీష్టి, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్, పీసీసీ మెంబెర్ తంగెల్లపల్లి రవి కుమార్, కాంగ్రెస్ నాయకులు పులిగిల్ల బాలయ్య, శివ, సుధాకర్, పాండు, శివ తదితరులు పాల్గొన్నారు.

# రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

అడ్డగూడూర్ మేజర్ న్యూస్ ః యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల పరిధిలోని కోటమర్తి గ్రామానికి చెందిన చల్ల సుభద్రకు సిఎంఆర్ఎఫ్ చెక్కును రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్, మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో తుంగతుర్తి నియోజకవర్గం అడ్డగూడూర్ మండలం కోటమర్తి గ్రామానికి చెందిన చల్ల సుభద్రకు 75000 రూపాయల చెక్కులను కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పాశం సత్యనారాయణ, మోత్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, గ్రామశాఖ అధ్యక్షులు చిత్తలూరి సోమయ్య గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ వేముల భిక్షం, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, లచ్చయ్య, నారాయణ, యాదయ్య, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు షకీల్‌పాష, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి ఉమేష్‌గౌడ్, శీల లింగయ్య, గునిగంటి యాదగిరి, గిరిబాబు, శోభన్, ఉప్పలయ్య, ఉమేష్, ఎలేందర్, ఆసిఫ్, నరేష్, నజీర్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుంది

## విద్యార్థులు తమ భవిష్యత్ తరాల కోసం ప్రత్యేక దృష్టి సారించాలి

## ఎమ్మెల్సీ (తీన్మార్ మల్లన్న) చింతపండు నవీన్ కుమార్





తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, విద్యార్థులు తమ భవిష్యత్తు తరాల కోసం ప్రత్యేక దృష్టి సారించి పట్టుదలతో క్రమశిక్షణతో విద్యాభ్యాసం నేర్చుకుని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ (తీన్మార్ మల్లన్న) చింతపండు నవీన్ కుమార్, అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కుమార్తె సక్పాల్ పటేల్ జన్మదినం సందర్భంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 2200 మంది విద్యార్థులకు షూస్ పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మంచి భవిష్యత్తు కల్పించి వారు ఒక మంచి స్థాయిలో ఉండాలని తమ అభిప్రాయం అన్నారు. ప్రైవేటు పాఠశాలకు వెళ్లి డబ్బులు వృధా చేసుకోకుండా ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న సకల సదుపాయాలను వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, విద్యార్థులు అందరూ టీచర్లు చెప్పినది మంచిగా నేర్చుకొని ఒక మంచి స్థాయికి ఎదగాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో సకల సదుపాయాలతో మంచి విద్యను ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందితే విద్యార్థులకు కలెక్టర్ సైకిళ్లు పంపిణీ చేయడం ఎంతో సంతోష దాయకం అన్నారు. విద్యారులు అందరూ పోటీ తత్వంతో చదువుతూ అందరు మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందాలన్నారు. వచ్చే ఏడాది ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ దొరకాలంటే తల్లిదండ్రులు పోటీ పడే విధంగా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థకి పెద్దపీట వేసిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారు ఈరోజు ప్రభుత్వ ఎమ్మెల్సీ అయ్యారు ఈ వేదిక నిదర్శనం అన్నారు. ప్రభుత్వ నియోజకవర్గంలోని విద్యార్థులందరికీ ఉచితంగా షూస్ పంపిణీ చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. మన జిల్లాలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చదివిన ప్రభుత్వ స్కూల్ నుండి ఈ కార్యక్రమం చేపట్టినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. మన జిల్లా కూడా గత సంవత్సరం విద్యా వ్యవస్థలో చాలా మార్పు వచ్చిందని చెప్పారు. జిల్లాలో పేద విద్యార్థులని గుర్తించి వారి ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులకు పరిస్థితి చూసి అ విద్యార్థిని దత్తత తీసుకొని చదివించడం అజ్ఞుగుతుందన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం రాష్ట్ర స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించిందన్నారు. కొన్ని గ్రామాల్లో మూత పడిన పాఠశాలలు తిరిగి ప్రారంభం అయ్యాయని అన్నారు. ఈ సంవత్సరం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక అడ్మిషన్స్ వచ్చాయని, ప్రభుత్వ పాఠశాలల మీద నమ్మకం పెరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి పొలిటికల్ జేఏసీ కోఆర్డినేటర్ కమిటీ చైర్మన్ సూదగాని హరిశంకర్ గౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, ఎంఈఓ మాలతి, తహసిల్దార్ దేశనాయక్, ఎంపీడీవో గీతారెడ్డి ఎంపీఓ వెంకటేశ్వర్లు, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అనాధ శ్రమంలో అన్నదానం



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో ఉన్న ఇందిరా వృద్ధాశ్రమంలో బుధవారం నల్ల బండగూడెం గ్రామ నికి చెందిన ఆకుమర్తి దొరబాబు రాధ కుమార్తె సౌజన్య పుట్టినరోజు సందర్భంగా అనాధాశ్రమంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలమంచి శ్రీనివాసరావు, ఆశ్రమం నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, ఇన్చార్జి జ్యోతి ఆశ్రమం సిబ్బంది దేవికా సిస్టర్, హర్ష, పాల్గొన్నారు.

# లక్ష్మీ సేహగల్ జోహార్లు అర్పించిన షేక్ ఖాజాబీ




మునగాల, మేజర్‌న్యూస్ : కెప్టెన్ లక్ష్మి సెహగల్ 12వ వర్ధంతి బుధవారం సందర్భంగా మునగాల మండలం పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు షేక్ ఖాజాబీ. కామ్రేడ్ కెప్టెన్ లక్ష్మి సెహగల్ చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించినారు. ఆమె మాట్లాడుతూ ఆనాడు సుభాష్ చంద్రబోస్ సహచరి ఆ తర్వాత కమ్యూనిస్టు ఉద్యమంలో కడదాగ సాగిన వీర వనిత. అని కొనియాడారు. స్వాతంత్రం కోసం పోరాడిన వీరులు దేశం కోసం నిలిచిన త్యాగధనులంతా ఎర్రజెండా పట్టి దేశ సేవకే సాగారు అందులో కామ్రే కెప్టెన్ లక్ష్మీసెగల్ ఒకరు. ఆమె వారసులు కూడా కమ్యూనిస్టు మార్క్ లిస్ట్ పార్టీలో ఉన్నారు. దేశానికి సిపిఎం పార్టీ మార్గదర్శన అన్నారు. ఈ కార్యక్రమానికి మహిళా సంఘం మండల కమిటీ సభ్యురాలు వెంపటి మైసమ్మ, మహిళా గ్రామ కమిటీ సభ్యులు బొల్లం శ్రీదేవి, దొడ్డి సుభద్ర, దైద జ్యోతి, షేక్ చాందిని, వీరమ్మ. ఖతిజాబేగం, సుల్తాన్ బి, కోడి రేణుక, షేక్ కాజా పాల్గొని జోహార్లు అర్పించినారు.

# మొదటి రోజు ప్రజావాణి

## పాల్గొన్న పలు శాఖల అధికారులు

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం నందు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై నిర్వహించిన అధికారులతో ప్రజా వాణి కార్యక్రమం మొదటిరోజు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, తహసిల్దారు సురేష్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విద్యుత్ శాఖ డి ఈ,పంచాయతీరాజ్ డి ఈ, మండల విద్యాధికారి, ఇరిగేషన్ డి ఈ, అగ్రికల్చర్, ఏ డి ఈ,నియోజకవర్గ అన్ని విభాగాల ఉన్నంత అధికారులు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకొని ప్రజా పాలన అందించాలి అన్ని విభాగాల అధికారులను ఒకే వేదికపై తీసుకొని రావాలని వారంలో ఒకరోజు ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అలాగే ప్రజల నుంచి సేకరించిన దరఖాస్తులను పరిశీలించి ఆ శాఖల అధికారులకు తెలియబరిచి 15 రోజుల్లో ఆ సమస్యని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. కావున నియోజకవర్గ ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరూ తమ సమస్యలను అధికారులకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మహాలక్ష్మి పథకం డిసెంబర్ 9, 2023 రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన, "మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం" కార్యక్రమం తేదీ: 23-07-2025 నాటికి 200 కోట్ల మహిళా ప్రయాణికులు ఈ పథకాన్ని వినియోగించుకొని, 6680 కోట్ల రూపాయల ప్రయాణ ఛార్జీలను ఆదా చేసుకున్నారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట డిపోలో యాదాద్రి బస్ స్టేషన్ నందు జరిగిన కార్యక్రమం లో, యాదగిరిగుట్ట శ్రీనివాస నాయుడు ముఖ్య అతిథిగా, డాక్టర్ పావని, మెడికల్ ఆఫీసర్, జిల్లా పరిషత్ బాలికలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బస్సులలో ప్రతిరోజు ప్రయాణించే మహిళా ప్రయాణికులను బహుమతులు, శాలువాలతో సత్కరించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి వీరి ద్వారా విజేతలకు బహుమతులను అందజేసినారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మురళీకృష్ణ, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్, గ్యారేజ్ ఇంచార్జ్ హనుమానాయక్, ముత్యాలు, మనోజ్ కుమార్, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# గెస్ట్ అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలోని కెఆర్‌ఆర్ ప్రభుత్వ అటానమస్ అర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులకు గెస్ట్ ప్రాతిపదికన దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హదస రా ణి మేడం మంగళవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఖాళీగా ఉన్న జువాలజీ, ఇంగ్లీష్, కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టులు బోధించేం దుకు సంబంధిత సబ్జెక్టులో పీజీ తో పాటు పీహెచ్ డి, నెట్, సెట్ అదనపు అర్హతతో పాటు బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఓసి బీసీ విద్యార్థులకు సంబంధిత సబ్జెక్టు పీజీ లో 55 శాతం మార్కులు, ఎస్సీ ఎస్టీలకు 50 శాతం మార్కులు మార్కులు ఉండాలని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 25న శుక్రవారం సాయంత్రం 4:30 లోపు కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలని ఆమె తెలిపారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి

## అడిషనల్ కలెక్టర్ రాంబాబు

కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలి అని జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు అన్నారు. 100 రోజుల కార్యక్రమంలో భాగంగా భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు బాలాజీ నగర్‌లో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికీ మొక్కలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని అన్నారు. పర్యావరణాన్ని మెరుగుపర్చడంలో ప్రతి ఇంటి భాగస్వామ్యం కీలకమని ఆయన పేర్కొన్నారు.మొక్కల పంపిణీ అనంతరం అదే ప్రాంతంలో గిరిజన సోదరులు జరుపుకునే ప్రత్యేక పండుగ అయిన తీజ్ ఉత్సవాల్లో అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, అధికారులు భవాని, రాజయ్య, వార్డ్ ఆఫీసర్ శ్రీకాంత్, ఆర్పి దుర్గ, భూక్యా పాపా నాయక్, భూక్యా కోటి నాయక్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం విజయవంతం పై సంబరాలు

కోదాడ, మేజర్‌న్యూస్ : డిసెంబర్ 9, 2023 రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా "మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం బుధవారం నాటికి 200 కోట్ల మహిళా ప్రయాణికులు ప్రయాణించిన సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు కోదాడ ఆర్టీసీ డిపోలో సంబరాలు నిర్వహించారు. ఈ పథకాన్ని వినియోగించుకొని, 6,680 కోట్ల రూపాయల ప్రయాణ ఛార్జీలను ఆదా జరిగిందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కోదాడ డిపోలో బస్టాండ్ నందు జరిగిన కార్యక్రమం లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జిలాని , ఏఎస్ఐ రాజా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బస్సులలో ప్రతిరోజు ప్రయాణించే మహిళా ప్రయాణికులను బహుమతులు మరియు శాలువాలతో సత్కరించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేసినారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ బి.శ్రీనివాస రావు, అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ, గ్యారేజ్ ఇంచార్జ్ రావు, హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్ మరియు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# ముంపు గ్రామస్తులకు ఇందిరమ్మ ఇండ్లు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మునుగుడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముంపు గ్రామాలకు ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తానని నాడు మాట ఇచ్చారు. మాట ఇస్తే మడమ తిప్పని నైజం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిది. ప్రజా ప్రయోజనాల కోసం శివన్నగూడ ప్రాజెక్టు నిర్మితమవుతోంది. ప్రాజెక్టులో ముంపునకు గురవుతున్న గ్రామాల్లో ఒకటైన నర్సిరెడ్డిగూడెం నిర్వాసితులకు ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించి నిర్వాసితుల సొంత ఇంటి కల నెరవేర్చారు. పెరిగిన వాతావరణాన్ని, చిన్ననాటి పెనవేసుకున్న గుర్తులను బంధాలను, గ్రామీణ అస్తిత్వాన్ని త్యాగం చేసిన ముంపు గ్రామస్తులకు ఎమ్మెల్యే రాజన్న తీపి కబురు అందించారు. ముంపుకు గురైన నర్సిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన 53 మంది నిర్వాసితులకు మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించారు. మునుగోడు నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం నివాసాలను, భూములను, పెరిగిన వాతావరణన్ని అస్తిత్వాన్ని త్యాగం చేశారని ముంపుకు గురైన నర్సిరెడ్డిగూడెంలోని ప్రతి నిర్వాసితునికి అండగా ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



హాలియా, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు హాలియా ఏటిసిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏటిసిలో వివిధ మెషినరీ ఏర్పాటు చేసినందున ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని ఏటీసీ ప్రిన్సిపల్ మల్లికార్జునను ఆదేశించారు. స్వాద్యామైనంత త్వరగా ఏటీసీ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి దృష్టికి తీసుకు వెళ్లి అన్ని ఏటిసిల ప్రారంభం సందర్భంగా హాలియా ఏటిసిని ప్రారంభించేలా చూస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఏ టి సిలో ఉన్న సౌకర్యాలు, విద్యార్థుల సంఖ్య, బ్యాచులు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని, రోబోటిక్ ఎక్సలెన్సీ, యంత్ర సామాగ్రిని జాగ్రత్తగా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ప్రస్తుత ఐటిఐలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలో రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో సాంకేతిక సమస్య కారణంగా కొంతమంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు మంజూరు కాలేదని, తిరిగి వారికి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని, అనంతరం రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని శాసనసభ్యులు జిల్లా కలెక్టర్‌తో విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నియోజకవర్గానికి కేటాయించిన ఇండ్లను మండలాల వారిగా ఆయా గ్రామాల్లో మంజూరైన వివరాల ఆధారంగా ఇండ్లు తక్కువ మంజూరు అయిన గ్రామాలకు సంబంధించి మరోసారి వెరిఫికేషన్ చేయించి కేటాయించిన ఇండ్లన్నీ గ్రౌండ్ అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ లెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, ఇంచార్జ్ తహసీల్దార్ రఘు, ప్రిన్సిపల్ మల్లికార్జున్ రావు తదితరులు ఉన్నారు.

# పల్లె దవాఖానాన పై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

## పల్లె దవాఖాను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతు రావు



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : పల్లె దవాఖాన పై ఆరోగ్యశాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వపరంగా కఠినంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హనుమంతు రావు సంబంధిత అధికారులను హెచ్చరించారు. బుధవారం తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలోని పల్లె దవాఖానను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో సిబ్బంది ఉన్నారో లేరో పరిశీలించారు. ఎంఎల్‌హెచ్‌పి అందుబాటులో లేకపోవడంతో ఎక్కడికి వెళ్లారు అని అడిగారు. ఆసుపత్రికి రోజు ఎంతమంది వస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. చిన్న పిల్లలకు వేసే వ్యాక్సిన్ ప్రక్రియను పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చిన చిన్నపిల్లల తల్లులని ఏ ఆసుపత్రిలో డెలివరీ జరిగిందని అడిగారు. రెగ్యులర్ చిన్నపిల్లలకు వ్యాక్సిన్ వేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే తల్లులు డెలివరీ అయ్యే విధంగా కృషి చేయాలన్నారు. అదేవిధంగా గ్రామాలలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ ఆరోగ్యాలను కాపాడుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఏ ఫిమేల్ కరీంబి,ఆశా వర్కర్ మంజుల పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా యూరియా అమ్మితే క్రిమినల్ కేసులు

## అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

మునుగోడు, మేజర్‌న్యూస్ : నిబంధనలకు విరుద్ధంగా యూరియాను అమ్మితే క్రిమినల్ కేసులు పెడతామని అదనపు కలెక్టర్(రెవెన్యూ) జె.శ్రీనివాస్ ఫెర్టిలైజర్ షాప్ యజమానులను హెచ్చరించారు.బుదవారం మండలంలోని ఎరువుల దుకాణాలను చండూరు ఆర్డీవో వి.శ్రీదేవి తో కలిసి ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం-2 షాప్ లో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో యూరియా, ఇతర ఎరువులు బిల్లులు, దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్లు మరియు బిల్ బుక్కులు పరిశీలించారు. ఈ యొక్క తనిఖీలలో యూరియా 179 బస్తాలు బిల్లులు, ఈపాస్ బిల్లు కానీ ఇవ్వకుండా అమ్మినట్లు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా యూరియా అమ్మడం వల్ల ఎరువుల చట్టం 1985 ప్రకారం చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అడిషనల్ కలెక్టర్ ఆదేశాల మేరకు మండల వ్యవసాయ అధికారి 146 బస్తాల యూరియా స్టాక్‌ను సీజ్ చేసి 6-ఏ కేస్ చేశారు. మండలంలో ఏ డీలర్ అయినా యూరియాను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఎమ్మార్పీ ధరకు మాత్రమే తప్పనిసరిగా రైతులకు బిల్లులు ఇచ్చి ఎరువులను అమ్మాలని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహసీల్దార్ నెలపట్ల నరేష్, ఏడిఏ బి.వేణుగోపాల్, మునుగోడు మండల వ్యవసాయ అధికారులు, రెవెన్యూ, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ఎమ్మెల్యేకి వినతి పత్రం



మునుగోడు, మేజర్‌న్యూస్ : జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని కోరుతూ బుదవారం టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గం జర్నలిస్టులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా వీలైనంత త్వరగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరీస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,టియుడబ్ల్యూజే (ఐజేయు) నియోజకవర్గ అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి ముడుపు శ్యామ్ సుందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు జాజుల స్వామి గౌడ్, సహాయ కార్యదర్శి దొమ్మాటి కృష్ణ, జర్నలిస్టులు కుంభం ఇంద్రసేనారెడ్డి, మారినేని ప్రభాకర్, దుబ్బా భాస్కర్, రెడ్డిమల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా లక్ష్యం

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన రెండో రోజే సోనియా గాంధీ పుట్టిన రోజున ప్రారంభించిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా ఇప్పటివరకు 200 కోట్ల ప్రయాణాలు పూర్తయ్యాయి. దీని ద్వారా రాష్ట్ర మహిళలు మొత్తం 6,680 కోట్లు ఆదా చేసుకున్నారు. ఈ సందర్భంగా టిజిఎస్ఆర్‌టిసి నిర్వహించిన వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ మహిళలు రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లాలన్నా ఉచితంగా ప్రయాణించగలుగుతున్నారు. ఓకప్పుడు నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల్లోకి తీసుకొచ్చాం. బస్సులను అద్దెకు ఇవ్వడం, పెట్రోల్ బంకులు మంజూరు చేయడం ద్వారా మహిళలకు ఆర్థికంగా నిలదొక్కుకునే మార్గం కల్పిస్తున్నాం. ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేసి మహిళలను యజమా నులుగా చేసిన ఘనత కూడా మా ప్రభుత్వానికి చెందుతుంది. మహాలక్ష్మి ఉచిత బస్సు పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న ఆర్టీసీ కార్మికులు, అధికారులు, యాజమాన్యానికి హృదయపూర్వక అభినందనలు. ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందుతున్న ప్రతి మహిళకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా లక్ష్యమన్నారు.

# నిరుపేద కుటుంబానికి శాగ చంద్రశేఖర్ రెడ్డి చేయుత

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః చౌటుప్పల్ మండల పరిధిలోని పంతంగి గ్రామానికి చెందిన ఆనగంటి ముత్యాలు ఇటివల అనారోగ్యంతో మరణించారు. ఇట్టి విషయం తెలుకొని నిరుపేద కుటుంబానికి బిజేపి జిల్లా నాయకులు శాగ చంద్రశేఖర్ రెడ్డి పదివేల ఆర్దిక సహయం బుదవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆక్షాంశించారు. మాజీ మండల అధ్యక్షులు సిహెచ్ మల్లేశం, మాజీ వార్డుసభ్యులు ఎ వేణు,యం రవి,నాయకులు ఐలయ్య, వెంకటేషం,తిరుమలేష్,శేఖర్,రాజేష్,నరేష్,నవీణ్,మణి తదితరులు పాల్గోన్నారు.